TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 22, మంగళవారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 136 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

అమెరికాలో పర్యటించనున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ట్రంప్‌తో

ద్వైపాక్షిక చర్చలు

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికాలో పర్యటించబోతున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ విషయాన్ని చైనా అధికారికంగా వెల్లడించింది. చైనా విదేశాంగా శాఖ ప్రతినిధి గువో జైకున్ వెల్లడించిన వివరాలివి. జిన్‌పింగ్ సెప్టెంబర్ 23-25 వరకు అమెరికాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు వ్యాపారం, వాణిజ్యం సహా కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి.అలాగే, ప్రపంచ శాంతి, అభివృద్ధి లక్ష్యంగా ఈ చర్చలు ఉంటాయి. చైనా-అమెరికా మధ్య నిర్మాణాత్మక, వ్యూహాత్మక సంబంధాలు, స్థిరత్వం, సహకారం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయని గువో అన్నారు. అలాగే, విబేధాల పరిష్కారానికి ప్రయత్నిస్తూ, ఇరు దేశాల ప్రయోజనాల కోసం ఈ పర్యటన ఉంటుందని వివరించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, ప్రగతి లక్ష్యంగా చర్చలు జరుపుతామన్నారు. మరోవైపు అమెరికాలో అడుగుపెట్టనున్న జిన్‌పింగ్‌కు నేరుగా ట్రంప్ స్వాగతం పలుకుతారని అమెరికా ప్రకటించింది.జిన్‌పింగ్‌తో అన్ని అంశాలపై తాను చర్చిస్తానని ట్రంప్ ఇటీవల మీడియాకు చెప్పారు. ట్రంప్, జిన్‌పింగ్ మధ్య తాజాగా అమెరికా విధించిన టారిఫ్‌లు, ఏఐ, టెక్నాలజీ, రక్షణ రంగంతోపాటు ఇరాన్‌తో అమెరికా యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, తైవాన్ సమస్, అంతరిక్ష ఆయుధాలు వంటివి కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. చైనా అధ్యక్షుడి పర్యటనకు సంబంధించి ఇటీవలే చైనా ఉపాధ్యక్షుడు హీ లిఫెంగ్ అమెరికాలో పర్యటించి, చర్చలు జరిపారు. చైనా, అమెరికా మధ్య అనేక అంశాల్లో విబేధాలున్న సంగతి తెలిసిందే.చైనా ఉత్పత్తులపై విధించే టారిఫ్‌లను జిన్‌పింగ్ వ్యతిరేకిస్తున్నారు. ఇదే సమయంలో ఇటీవల రష్యా, ఇరాన్ నుంచి చమురు కొనే దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలను కూడా చైనా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో చైనా-అమెరికా మధ్య జరగబోయే చర్చలపై ఆసక్తి నెలకొంది.

రాయదుర్గంలో

ఇందిరమ్మ టవర్స్

- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా,

మిగతా 2 లో

హనీమూన్ లాగా బస్సులు వేసుకుని తిరుగుతున్నారు..

కాంగ్రెస్ ఎంపీలకు భూములు, ఫామ్ హౌస్‌లు లేవా...?

: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జూరాల నీళ్లు అడిగితే బీఆర్ఎస్ నాయకులను నిర్బంధంలో ఉంచారు. జూరాల నీళ్లను ఇవ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఎందుకు ..? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ..

ఉత్తరప్రదేశ్ విభజన అనివార్యం

నాలుగు రాష్ట్రాలుగా విభజించాలి

మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్

లక్నో: ఉత్తరప్రదేశ్ మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన అనివార్యమని ఆయన తెలిపారు. త్వరలోనే నాలుగు రాష్ట్రా లుగా విడిపోతుందని చెప్పారు. 'పూర్వాం చల్' ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే, రాజ్‌భర్ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్య మంత్రి అవుతారని ఆయన అన్నారు. సుహెల్ దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్బీఎస్పీ) అధినేత, ఉత్తరప్రదేశ్ మంత్రి అయిన ఓం ప్రకాష్ రాజ్‌భర్, సోమవారం జరిగిన ఒక కార్య క్రమంలో మాట్లాడారు. 'పూర్వాంచల్' ను ప్రత్యేక రాష్ట్రంగా చేయాలన్న తన డిమాండ్ ను ఆయన మరోసారి ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి కాగా, తూర్పు ఉత్తరప్రదేశ్ లోని తమ సామాజిక వర్గం జనాభా, ఓట్ల వాటా గురించి ఓం ప్రకాష్ రాజ్‌భర్ మాట్లాడారు. 'రాష్ట్ర విభజన అనివార్యం. పూర్వాంచల్, మధ్యాంచల్, బుందేల్‌ఖండ్, హరిత్ ప్రదేశ్ వంటి ప్రాంతాలతో రాష్ట్రాన్ని విభజించాలి. అంబేద్కర్ నగర్ మొదలుకొని మనం ప్రస్తుతం ఉన్న ఈ ప్రాంతం వరకు చూస్తే, మొత్తం పూర్వాంచల్ ప్రాంతంలో రాజ్‌భర్ సామాజిక వర్గమే అత్యధిక ఓట్ల వాటా కలిగి ఉంది.

ఉద్యోగులకు 'టిప్' ఇవ్వండి..

అవినీతిని ప్రోత్సహించేలా కర్ణాటక కాంగ్రెస్ మంత్రి వ్యాఖ్యలు

సభలోనే ఎదురు తిరిగిన ప్రజలు బెంగళూరు, సెప్టెంబర్ 21 : చేసిన పనికి కృతజ్ఞతాపూర్వకంగా ప్రభుత్వ అధికారులకు టిప్పులు ఇవ్వవచ్చని కర్ణాటక కాంగ్రెస్ మంత్రి శివలింగే గౌడ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో వివాదానికి దారితీశాయి. హాసన్ జిల్లాలో శనివారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో గౌడ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ పనిని నిజాయితీగా, సకాలంలో పూర్తి చేసే అధికారికి ఏదైనా ఇవ్వడంలో తప్పు లేదని ఆయన పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తాయి. మంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో బయటకు రావడంతో వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే జీతాలు పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు .

డీఎస్సీపై దమ్ముంటే అసెంబ్లీకి రండి..

దాడులెందుకు

- వైసీపీపై చంద్రబాబు ఫైర్

- గురువులపై దాడులను చూస్తూ ఊరుకోబోమని సీఎం చంద్రబాబు హెచ్చరిక
- డీఎస్సీ నియామకాలపై అభ్యంతరాలుంటే కోర్టుకు వెళ్లాలని సూచన
- రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తే తోకలు కత్తిరిస్తామని వ్యాఖ్య
- గత ప్రభుత్వమిచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగానే నియామకాలు జరిగాయన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు

"డీఎస్సీ నియామకాలపై దమ్ముంటే, ఆధారా లుంటే చర్చించడానికి అసెంబ్లీకి రండి.. వాస్తవాలతో మీ నోరు మూయిస్తాం. అంతేగానీ, ఉద్యోగాలు పొందిన ఉపాధ్యా యులపై దాడులు చేయడమేంటి?" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇవాళ విజయవాడలో జరిగిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. గురువులపై 'గొడ్డలి పార్టీ' దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం కుప్పంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, నియామక ప్రక్రి యపై అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉండగా, భౌతిక దాడులకు దిగడం రౌడీయిజానికి నిదర్శనమని మండిపడ్డారు.గురువులపై దాడులు బరితెగింపే ఉపాధ్యాయులపై దాడులు చేయడం దారుణమని, ఇది వారి బరితెగింపు చర్యలకు నిదర్శనమని చంద్రబాబు అన్నారు. "డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు తమవి కష్టార్జితమని చెబుతున్నారు.

ఢిల్లీలో మూడో జాతీయ ఏఎన్‌టీఎఫ్ సదస్సు..

ప్రారంభించనున్న అమిత్ షా



దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ చీఫ్‌ల 3వ జాతీయ సదస్సును ఢిల్లీలో నిర్వహించనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. దేశంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సదస్సులో .

ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు

అత్యంత దుర్మార్గం

మహబూబ్ నగర్ : జూరాల ఆయకట్టుకు సాగునీరిచ్చి పంటలు కాపాడాలని రైతుల పక్షాన డిమాండ్ చేసిన ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టుచేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా నిర్బంధించడం రేవంత్ రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి , న్యాయమైన డిమాండ్ తో నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కారు కుట్ర చేస్తోందని విమర్శించారు.సీఎంగా విఫలమైన రేవంత్ తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే, బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులని అన్నారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీటి లభ్యత ఉన్నా కూడా విడుదల చేయకుండా పనికిరాని కుంటిసాకులతో రేవంత్ సర్కారు పచ్చని పంటల ఉసురు తీస్తోందని పేర్కొన్నారు. తమ పంటలను కాపాడుకునే ఏకైక తపనతో గుండెపగిలిన రైతులు జూరాల గేట్లు ఎత్తే ప్రయత్నం చేస్తే, వారిపై అక్రమ కేసులు బనాయించి ప్రభుత్వం అన్నదాతలను అన్నివిధాలా అరిగోస పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.తాగునీటికి కేవలం రెండు టీఎంసీలు సరిపోతాయని తెలిసినా, 9 టీఎంసీలున్న జూరాల నుంచి చుక్క నీరు విడుదల చేయకుండా ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులను సంక్షోభంలోకి నెట్టడం క్షమించరాని పాపమని వెల్లడించారు. అక్రమంగా అరెస్టుచేసిన బీఆర్ఎస్ నేతలను ప్రభుత్వం విడుదల చేయడంతోపాటు జూరాల ఆయకట్టు రైతులకు వెంటనే రిలీజ్ చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

తెలంగాణ మంజీరా

22, మంగళవారం, సెప్టెంబర్

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు.

ఢిల్లీలో మూడో జాతీయ ఏఎన్‌టీఎఫ్ సదస్సు..

మొదటిపేజీ తరువాయి

ప్రారంభించనున్న అమిత్ షా

చర్చించనున్నారు. ఇందులో భాగంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నారు.హైదరాబాద్ ఉప్పల్‌లో దారుణం.. బాలికపై అత్యాచారం..మరుగుతున్న మసాలా టీలో ఐఫోన్ 18 ప్రో మాక్స్.. వీడియో వైరల్ ఏబీఎన్ కథనంతో కదిలిన అధికార యంత్రాంగం.. ఎంజీఎంకు కలెక్టర్ మాజీ మంత్రి కారుమూరిని కస్టడీకి తీసుకున్న ఈడీ అధికారులు..లంచం గౌరవంగా ఇవ్వండి.. కర్ణాటక మంత్రి వ్యాఖ్యలపై దుమారం..దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ జూరాలలో 9 టీఎంసీల నీళ్లు.. రైతులకు ఎందుకివ్వరు? నిరంజన్ రెడ్గ జయవాడలో వైసీపీ వర్సెస్ స్పోర్ట్స్ కోటా టీచర్లు.. శాప్ కార్ హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్తత.. నిమజ్జనానికి అనుమతి కేరళంలో బీభత్సం సృష్టిస్తున్న వర్షాలు.. ఐదుగురి మృతి, పలువుర నందిగామలో రూ.4 కోట్ల కరెన్సీతో కొలువుదీరిన గణనాథుడు..అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు.. ముగ్గురి మృతి గురజాడ జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నాం: మంత్రి నారా హైదరాబాద్ ఉప్పల్‌లో దారుణం.. బాలికపై అత్యాచారం..మరుగుతున్న మసాలా టీలో ఐఫోన్ 18 ప్రో మాక్స్.. వీడియో వైరల్ ఏబీఎన్ కథనంతో కదిలిన అధికార యంత్రాంగం.. ఎంజీఎంకు కలెక్టర్ మాజీ మంత్రి కారుమూరిని కస్టడీకి తీసుకున్న ఈడీ అధికారులు.. లంచం గౌరవంగా ఇవ్వండి.. కర్ణాటక మంత్రి వ్యాఖ్యలపై దుమారం..దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ జూరాలలో 9 టీఎంసీల నీళ్లు.. రైతులకు ఎందుకివ్వరు? నిరంజన్ రెడ్విజయవాడలో వైసీపీ వర్సెస్ స్పోర్ట్స్ కోటా టీచర్లు.. శాప్ కార్ హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్తత.. నిమజ్జనానికి అనుమతి కేరళంలో బీభత్సం సృష్టిస్తున్న వర్షాలు.. ఐదుగురి మృతి, పలువుర నందిగామలో రూ.4 కోట్ల కరెన్సీతో కొవుదీరిన గణనాథుడు..అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు.. ముగ్గురి మృతి గురజాడ జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నాం: మంత్రి నారామాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి 2026–29 నార్కోటిక్స్ కంట్రోల్ విజన్ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన లక్ష్యాలపై సదస్సులో చర్చ జరగనుంది. రాష్ట్రాల్లో అమలవుతున్న చర్యలు, ఎదురవుతున్న సవాళ్లు, సమాచార మార్పిడి, దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పనిచేస్తున్న డ్రగ్ కార్టెల్స్‌ను గుర్తించి, వాటిని ఛేదించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా కొత్త రకాల సింథటిక్ డ్రగ్స్, వాటి తయారీకి ఉపయోగించే సీక్రెట్ ల్యాబొరేటరీస్, అక్రమ సరఫరా నెట్‌వర్క్‌లను గుర్తించి అడ్డుకోవడంపై చర్చించన్నట్టు తెలుస్తోంది.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని జరుగుతున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా కూడా సదస్సులో కీలకం కానుంది. డార్క్‌నెట్ ద్వారా జరుగుతున్న డ్రగ్స్ విక్రయాలు, క్రిప్టోకరెన్సీ ఆధారిత లావాదేవీల వంటి నేరాలను గుర్తించడం, వాటిపై సమర్థంగా దర్యాప్తు చేయడం, నిందితుల ఆర్థిక నెట్‌వర్క్‌లను ఛేదించడం వంటివి ఇందులో ఉన్నాయి. 'యునైటెడ్ రిజాల్వ్ – షేర్డ్ రెస్పాన్సిబిలిటీ' అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సు.. మాదకద్రవ్యాల నియంత్రణలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంస్థలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.హోంమంత్రి అమిత్ షా.. ఈ సదస్సుతో పాటు లఖ్‌నవూ, డెహ్రాడూన్‌లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(చీజదీ) జోనల్ కాంప్లెక్స్‌లకూ శంకుస్థాపన చేయనున్నారు. మాదకద్రవ్యాలపై నిఘా, దర్యాప్తు, వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ మౌలిక వసతులు కీలక పాత్ర పోషించనున్నాయి. అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఏఎన్‌టీఎఫ్‌కు అవార్డు అందించనున్నారు. అలాగే పునరుద్ధరించిన ఎన్‌సీబీ వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించనున్నారు. ప్రజలకు నార్కోటిక్స్ నియంత్రణ సంబంధిత సమాచారాన్ని మరింత సమర్థంగా అందించేందుకు ఈ వెబ్‌సైట్ ఉపయోగపడనుంది.

గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం..

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్..

జగిత్యాల టౌన్ సెప్టెంబర్ 21:(తెలంగాణ మంజీరా).

సమాజంలో సమానత్వం, గౌరవం, వివక్ష రహిత వాతావరణానికి పోలీసుల వినూత్న ముందడుగుగణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నట్లు .జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించిన ఎస్పీ.గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించనున్న 17 మంది ట్రాన్స్‌జెండర్లకు టీ–షర్ట్‌లను అందజేశారు. అనంతరం వారికి విధుల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, మార్గదర్శకాలను అందించారు.

హనీమూన్ లాగా బస్సులు వేసుకుని తిరుగుతున్నారు.. కాంగ్రెస్ ఎంపీలకు భూములు, ఫామ్ హౌస్‌లు లేవా...?

మొదటిపేజీ తరువాయి

. రైతులు బాధపడుతుంటే ప్రాజెక్టు నిండా నీళ్లు.. రైతుల కండ్లల్లో కన్నీళ్లు.. ఈ బాధను చూడలేక మా బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వేలాది మంది రైతులు జూరాలను సందర్శించి ఆ నీళ్లను మాకెందుకు వదలరు. మాకు వదిలిపెట్టండి అని మొర పెట్టుకొని ప్రాజెక్టుకు పోదామంటే మా నాయకులను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేస్తారు. అంటే నీళ్లడిగితే నిర్బంధమా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో అసమర్థ ప్రభుత్వం నడుస్తోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు. బీసీలకు మంత్రి పదవుల్లోనూ ప్రాధాన్యత ఇవ్వలేదు. సమైక్య పాలకులకు బుద్ధి చెప్పే విధంగా కేసీఆర్ కరెంటు ఇచ్చారన్నారు. రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితి లేదు. 22ఏ అంశంలో రైతులు, బీసీలు ఎక్కువ ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ చెరో 8 మంది ఎంపీలు ఉన్నారు హనీమూన్ లాగా ఇక్కడ ఎంపీలు బస్సులు వేసుకుని తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ఇండియా,పాకిస్తాన్ విభజనతో పోల్చినా కాంగ్రెస్ ఎంపీలు మాట్లాడలేదు కాంగ్రెస్ ఎంపీలకు భూములు, ఫామ్ హౌస్‌లు లేవా...? జెన్ జీ విద్యార్థులు ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారు. పోలీసులు అతిగా వ్యవహరించవద్దు. జూరాలలో త్రాగు నీటికి 9 టీఎంసీలు అవసరం లేదు. తాగునీటి అవసరాల పేరుతో పంటలు ఎండబెట్టొద్దు.తెలంగాణ వార్తలుగోదావరిలో ఏపీకి నీళ్లను ఎందుకు వదిలిపెడుతున్నారు..మేడిగడ్డ రెండు పిల్లర్లను రిపేర్ చేసే తెలివి ఈ ప్రభుత్వానికి లేకుండా పోయింది.. ఇపుడు కూడా కన్నె పల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేసే అవకాశమున్నా చేయడం లేదన్నారు. సీజన్ ప్రారంభం లోనే కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి ఉంటే సాగు తాగు నీళ్లకు కొరత ఉండేది కాదన్నారు.

ఉత్తరప్రదేశ్ విభజన అనివార్యం నాలుగు రాష్ట్రాలుగా విభజించాలి మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్

మొదటిపేజీ తరువాయి

కాబట్టి పొత్తు పెట్టుకునే ఏ పార్టీ అయినా, భవిష్యత్తులో ఏర్పడే పూర్వాంచల్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజ్‌భర్ సామాజిక వర్గానికి చెందినవారే అయి ఉండాలన్న షరతును ముందుగానే నిర్ణయించాలి' అని అన్నారు.మరోవైపు ఈ కార్యక్రమం అనంతరం పలు మీడియా సంస్థలతో కూడా మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌ను నాలుగు చిన్న రాష్ట్రాలుగా విభజించడం అనివార్యమని స్పష్టం చేశారు. త్వరలోనే ఇది జరుగుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా ఎన్నికల పొత్తుల విషయంలో ప్రతిపాదిత 'పూర్వాంచల్' రాష్ట్రానికి రాజ్‌భర్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడినే ముఖ్యమంత్రిని చేయాలన్నది రాజీ లేని షరతు అని రాజ్‌భర్ అన్నారు.కాగా, ఉత్తర ప్రదేశ్‌ను నాలుగు రాష్ట్రాలుగా విభజించాలనే ప్రతిపాదనపై ఆ రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా చర్చ జరుగుతున్నది. తూర్పు ఉత్తర ప్రదేశ్ ప్రాంతాన్ని 'పూర్వాంచల్'గా, మధ్య ప్రాంతాన్ని 'మధ్యాంచల్' లేదా 'అవధ్ ప్రదేశ్'గా, దక్షిణ ప్రాంతాన్ని 'బుందేల్‌ఖండ్'గా, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాన్ని 'హరిత్ ప్రదేశ్' లేదా 'పశ్చిమ ప్రదేశ్'గా ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు, స్థానిక రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర విభజన అంశం మరోసారి తెరపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకున్నది.ప్రకాష్ రాజ్‌భర్ మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌ను నాలుగు చిన్న రాష్ట్రాలుగా విభజించడం అనివార్యమని స్పష్టం చేశారు. త్వరలోనే ఇది జరుగుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా ఎన్నికల పొత్తుల విషయంలో ప్రతిపాదిత 'పూర్వాంచల్' రాష్ట్రానికి రాజ్‌భర్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడినే ముఖ్యమంత్రిని చేయాలన్నది రాజీ లేని షరతు అని రాజ్‌భర్ అన్నారు.కాగా, ఉత్తర ప్రదేశ్‌ను నాలుగు రాష్ట్రాలుగా విభజించాలనే ప్రతిపాదనపై ఆ రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా చర్చ జరుగుతున్నది. తూర్పు ఉత్తర ప్రదేశ్ ప్రాంతాన్ని 'పూర్వాంచల్'గా, మధ్య ప్రాంతాన్ని 'మధ్యాంచల్' లేదా 'అవధ్ ప్రదేశ్'గా, దక్షిణ ప్రాంతాన్ని 'బుందేల్‌ఖండ్'గా, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాన్ని 'హరిత్ ప్రదేశ్' లేదా 'పశ్చిమ ప్రదేశ్'గా ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు, స్థానిక రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర విభజన అంశం మరోసారి తెరపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకున్నది

జీవో 25ని సవరించాలి,

ప్రాథమిక పాఠశాలలలో విద్యావాలంటరీలను నియమించాలి

రాజన్న సిరిసిల్ల తెలంగాణ మంజీరా

బోయినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న నారాయణలు మాట్లాడుతూ...ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ఇట్టి కొరతను తాత్కాలికంగా తీర్చడానికి ప్రభుత్వం వెంటనే విద్యా వాలంటరీలను నియమించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వము డిఎస్సీ నిర్వహించి ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఎస్జీటీల కొరతను నివారించాలన్నారు. 70 మంది విద్యార్థులు ఉన్న ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడం ప్రాథమిక విద్యకు శ్రేయస్కరం కాదని తెలియజేశారు విద్యా వ్యవస్థలో కిందిస్థాయిలో ఉన్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో అధికారులు విఫలమవుతున్నారు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం లేదు పేపర్లలో వచ్చినటువంటి వార్తలు సర్ప్లస్ టీచర్స్ అనేది అది కరెక్ట్ కాదు కావున ఇప్పటికైనా ప్రభుత్వము సర్వ చూపి విద్యాభివృద్ధి కొరకు కృషి చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వం ఇది మరొక అవకాశంగా భావించి ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యాభివృద్ధికి తోడ్పడుతారని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, బోయినపల్లి మండల అధ్యక్షుడు సిరిపురం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి చిలకపాటి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు శ్రీరాముల సతీష్, టిఆర్టిఎఫ్ నాయకులు నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు 'టిప్' ఇవ్వండి.. అవినీతిని ప్రోత్సహించేలా కర్ణాటక కాంగ్రెస్ మంత్రి వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

అదనపు డబ్బు ఎందుకు ఇవ్వాలన్న ప్రశ్నలు ప్రజల నుంచి ఎదురవుతున్నాయి. అధికారులకు టిప్పులు ఎందుకివ్వాలని ఓ రైతు ప్రశ్నించాడు. ఇతర రైతులు కూడా ప్రశ్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది నా ఉద్దేశం అదికాదు తన వ్యాఖ్యలను ప్రజలు అపార్థం చేసుకున్నారని అనంతరం మంత్రి గౌడ వివరణ ఇచ్చారు. తమ విధులను నిజాయితీగా, సకాలంలో పూర్తి చేసే అధికారులను అభినందించలని ఆయన చెప్పారు. అయితే ప్రజల నుంచి డబ్బు డిమాండ్ చేసే హక్కు ఏ ఉద్యోగికీ లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

గంపలగూడెం, తెలంగాణ మంజీరా

సమాజంలో మహిళాభ్యుదయం, స్వేచ్ఛ, హక్కులు గౌరవం వంటి అంశాలను దశాబ్దన్నర క్రితమే ధైర్యంగా స్పష్టంగా గళ మెత్తి పలికిన మహానుభావుడు గురజాడ వెంకట అప్పారావు అని రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం నాడు తిరువూరు గ్రేడ్ వన్ గ్రంథాలయంలో గురజాడ అప్పారావు 164వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. తెలుగు సాహిత్యానికి , సమాజ సంస్కరణకి కృషిచేసిన గురజాడ అప్పారావు అభినందనీయుడని, మహానుభావుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శ్రీలత, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర కాలనీలో కన్నుల పండుగ గా వినాయక నవరాత్రి ఉత్సవాలు..

అంగరంగ వైభవంగా సామూహిక కంకుమార్చన.. అన్న ప్రసాద వితరణ..

భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు.

కరీంనగర్ తెలంగాణ మంజీరా

కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ (అల్గునూరు) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ సముదాయ ప్రాంగణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా , కన్నుల పండువగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో చేపట్టిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికిభక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తులందరూ భక్తిభావంతో స్వామివారి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామిల ఆధ్వర్యంలో గణనాధునికి విశిష్ట ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహిస్తున్నారు . వినాయక ఉత్సవాల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగాపాలుపంచుకుంటూ గణనాథుని కృపకు పాత్రులవుతున్నారు.ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ నిర్వాహక కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ప్రశాంత్, సంతోష్ కుమార్, సాయికుమార్, అక్షయ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, చిందం మనోహర్, పెండ్యాల నాగరాజు, పెండ్యాల సాయి , చిందం సాయి, తిరుపతి, ఐతం గణేష్ , ఐతం నందన్ , కృష్ణ , స్వానిక్ కుమార్ , ప్రీతం, వరాల సాయి వంశీ, రామ్ చరణ్ , సాయి హర్షిత్ , రేణి , మాధవ్, రేవంత్ , మనోహర్ , విద్యాధరన్ , వెంకటేష్, సాయి లికిత్ , రాజీవ్ పటేల్ లతో పాటు శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్ , ఐతం వెంకన్న, సల్ల మల్లేశం , రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం , సిద్దయ్య , నర్సింగం, ముత్యం రెడ్డి, నూనె మధుసూదన్ , చిందం మల్లయ్య , నారాయణ , బూట్ల కరుణాకర్ , రాజేందర్ , శంకర్ శర్మ , ఐతం మహేష్, చిందం సంపత్ , స్వామి , కొట్టాల శ్రీనివాస్ , మోగిలి, తదితరులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టు ముట్టడికి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అరెస్ట్

రైతులకు సాగునీరు విడుదల చేయాలంటూ బి ఆర్ ఎస్ ఆందోళన కార్యక్రమం

అమరచింత తెలంగాణ మంజీరా సెప్టెంబర్ 21.

జూరాల ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతుల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు జూరాల డాం ముట్టడికి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని పోలీసులు జూరాల క్యాంపు దగ్గర అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ వాళ్లతో మాట్లాడుతూ నిన్న మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడిన తీరుకు సమాధానం ఇస్తూ మాట్లాడారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టదు కృష్ణ నీళ్లు ఆంధ్రకు తీసుకెళ్తుంటే ఇక్కడ డ్యాం లో తొమ్మిది టీఎంసీ నీళ్ళు నిల్వ ఉన్నది, రెండు టీఎంసీల నీళ్లు వదిలితే డ్యామ్ కింద సాగు చేస్తున్న రైతులకు నీళ్లు వదిలితే పంట చేతికి వస్తుంది, ఎల్ నినో ప్రభావం వల్ల తాగునీటికి ఇబ్బంది అవుతుందని చెప్పడం ప్రభుత్వం చేతగాని పని అని విమర్శించారు. కర్ణాటక రాష్ట్రం నుండి ఐదు టీఎంసీల నీళ్లు వదిలించండి మీ చేతనైతే అంతేగాని రైతులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం రేవంత్ సర్కారుపై విరుచుకపడ్డారు. పోలీసులు మాజీ ఎమ్మెల్యే ను కొత్తకోట పోలీస్ స్టేషన్ కి తరలించారు. అంతకుముందు మండల కేంద్రాలలో టిఆర్ఎస్ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. అక్రమ అరెస్టులతో రైతుల ఉద్యమాలను ఆపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు మాట్లాడుతూ సాగునీరు విడుదల చేయాలంటూ మేము శాంతియుతంగా ధర్నా చేస్తున్నడంతో మాకు మద్దతుగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. అరెస్టులతో రైతుల ఉద్యమాన్ని అడ్డుకోలేరని రైతులు స్పష్టంగా తెలిపారు. సాగునీరు విడుదల చేయకపోతే జూరాల ప్రాజెక్టు దగ్గర ఆందోళన కార్యక్రమము చేపడతామని సమాంతర కాలువలోకి దిగి నిరసన తెలుపుతూ ఈరోజు సాయంత్రం కల్లా సాగునీటి విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. టిఆర్ఎస్ పిలుపు మేరకు అమరచింత ఆత్మకూరు మండలాల రహదారులు సిఐ శివకుమార్ ఎస్సై ఎం స్వాతి, జయన్న వారి ఆధ్వర్యంలో మస్తిపురం ఎక్స్ రోడ్ ప్రాజెక్ట్ దగ్గర పోలీసు బలగాలు మోహరించారు.

తెలంగాణ మంజీరా

22, మంగళవారం, సెప్టెంబర్

అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ

తొగర్‌పల్లిలో పేద కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

కొండాపూర్ మండల పరిధిలోని తొగార్‌పల్లి గ్రామానికి చెందిన గుడ్డి సంతోష్ కుమార్తె అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు తక్షణమే స్పందించారు. కుటుంబ సభ్యులు జగ్గారెడ్డి, నిర్మల జయప్రకాశ్‌రెడ్డిలను ఆశ్రయించగా, రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఎల్‌ఓసీని ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్ ప్రభాకర్, ఉమ్మనోళ్ల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి కరెంట్ తిప్పలా..?

జిల్లా కలెక్టరు కు రైతు సంఘం నాయకుల వినతి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా వ్యాప్తంగా రైతులు వ్యవసాయం చేయలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు రైతుల ఆధ్వర్యంలో తెలంగాణ కిసాన్ సమితి సయ్యద్ అథర్ హమ్మద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అథర్ హామ్మద్ మాట్లాడుతూ వ్యవసాయానికి చెఱుకు, బంగాళాదుంప పంటల సాగుకు అత్యంత కీలకమైన సమయంలో విద్యుత్ తిప్పలు వస్తుందని వివరించారు. ప్రారంభమైంది. సకాలంలో, అంతరాయం లేని నీటి సరఫరా అవసరం. వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం 24 గంటల నిరంతర 3-ఫేజ్ విద్యుత్ సరఫరాను వాగ్దానం చేసినప్పటికీ, వాస్తవానికి ఇక్కడి రైతులకు 10 గంటల కూడా విద్యుత్ వ్యవసాయానికి సరఫరా చేయడం లేదని మండిపడ్డారు.



నకిలీ పత్రాల తయారీపై విచారణ చేపట్టాలి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

భూమికి సంబంధించిన పత్రాల్లో నకిలీ పత్రాల తయారీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు లేఖ సమర్పించారు. గతంలో సమర్పించిన ఫిర్యాదులో వివాదాస్పద పత్రాల నిజమైనతనంపై అనుమానాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఫైల్ నంబర్ 035240/11/06/హెచ్ఎండిఏ/12032021కు సంబంధించిన పత్రాలతో పాటు తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల నుంచి పొందిన రికార్డులను కూడా సమర్పించినట్లు పేర్కొన్నారు. సంబంధిత భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు రికార్డులు సూచిస్తున్నాయని తెలిపారు. పత్రాలు నకిలీవని లేదా మోసపూరితంగా ఉపయోగించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై క్రిమినల్, ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూభారతి రికార్డుల్లో సంబంధిత భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు నమోదై ఉండగా, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డుల్లో వేరేగా ఉందని, విచారణ జరిపించాలని శ్రీనివాస్ కోరారు. గతంలో సమర్పించిన ఫిర్యాదుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను తెలియజేయాలని ఆయన కోరారు. ఫిర్యాదుకు గత లేఖ, వివాదాస్పద పత్రం, తహసీల్దార్ కార్యాలయ రికార్డులు, నిషేధిత జాబితా, భూ భారతి రికార్డులు, ఆర్డీవో కార్యాలయ కమ్యూనికేషన్ ప్రతులను జత చేసినట్లు తెలిపారు.

రోడ్డునే మింగేస్తున్న అక్రమ నిర్మాణాలు!

ఇష్టారాజ్యంగా భవనాలు.. రహదారి స్థలంలోనే మెట్లు, నిర్మాణాలు

అనుమతులు ఒకటైతే.. అంతస్తులు మరొకటా? అధికారుల నిఘా ఎక్కడ?

సంగారెడ్డి/ కొండాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మల్కాపూర్ చింతల నుంచి మల్లేపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై ఆక్రమణలు, అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా నిబంధనల ప్రకారం ఖాళీ స్థలం ఉండాల్సి ఉన్నప్పటికీ, రహదారి పరిధిలోకి చొచ్చుకొచ్చేలా కొందరు నిర్మాణ దారులు మెట్లు, షెడ్లు, భవన నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి స్థలానికే ఎసరు! ప్రధాన పాయింట్: రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని ఖాళీగా ఉంచాల్సి ఉండగా, నిర్మాణాలు రోడ్డు వైపునకు విస్తరిస్తున్నాయనే ఆరోపణలు.ఫిర్యాదులు చేసినా ఫలితం లేదా?గ్రామపంచాయతీ, ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి నిర్మాణాల విషయాన్ని తీసుకెళ్లినా క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు.జీం2 అనుమతి.. నాలుగు, ఐదు అంతస్తుల నిర్మాణాలా? హెచ్ఎండీఏ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో నిర్మాణాలకు సంబంధిత నిబంధనలు, అనుమతులు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. కానీ మల్కాపూర్ శివారులో అనుమతులకు మించి నాలుగు, ఐదు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పంచాయతీ అనుమతుల పేరుతో అదనపు నిర్మాణాలా?కొన్ని నిర్మాణాలకు గ్రామపంచాయతీ స్థాయిలో అనుమతులు తీసుకుని, ఆ అనుమతుల పరిమితిని దాటి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల కళ్లముందే.. నిర్మాణాల జోరు! రాజకీయ

ఒత్తిళ్లా.. అధికారుల నిర్లక్ష్యమా? ఉన్నతాధికారుల తనిఖీలు తప్పనిసరి జిల్లా కేంద్రానికి సమీపంలోనే ఈ తరహా నిర్మాణాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ, గ్రామపంచాయతీ, హెచ్ఎండీఏ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు, నిర్మాణ విస్తీర్ణం, అంతస్తుల సంఖ్య, రహదారి స్థల ఆక్రమణ తదితర అంశాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు ఎన్ని నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయి? ఎన్ని భవనాలు అనుమతులకు మించి నిర్మిస్తున్నారు? రహదారి పరిధిలోకి నిర్మాణాలు వచ్చాయా? అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులు ఎలా స్పందిస్తారో అప్పటి వరకు వేచి చూడాల్సిందే..?

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ప్రతి వినతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి

అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు లు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ ప్రతి దరఖాస్తును పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 79 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. డివిజన్ ల వారిగా సంగారెడ్డి 20, నారాయణఖేడ్ 2, జహీరాబాద్ 2, కలెక్టరేట్‌కు 55 దరఖాస్తులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవిన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఎంప్లాయిమెంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథ గ్రిడ్, యూత్ వెల్ఫేర్, కోపరేటివ్, లేబర్, అగ్రికల్చర్, విద్య, వైద్య ఆరోగ్య శాఖ, డి ఆర్ డి ఓ, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పోలీస్, ట్రైబల్ వెల్ఫేర్, మహిళా, శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఇఇ పి ఆర్, ఎక్సైజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అన్నధానం... మహాధానం

డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధుగౌడ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు ఆర్.మధుగౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు పట్టణంలోని బైపాస్ రోడ్డులోని శివాని అపార్ట్మెంట్ గణేష్ మండల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు మధుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం..!

- ఆరూర్ గ్రామంలో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం -గ్రామ సర్పంచ్ నాయకోటి లావణ్య మధు

సదాశివపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఆరూర్ గ్రామపంచాయతీ పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ నాయకోటి లావణ్య మధు భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు ఆరోగ్య కరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు నిలిచి పోవడం, ఇళ్ల పరిసరాల్లో దుర్వాసన వ్యాపించడం, దోమల బెడద పెరగడం వంటి సమస్యలను గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే మురుగునీటిని సక్రమంగా తరలించడంతో పాటు, రహదారులు, వీధులు, నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పనుల ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణంలో ఉపయోగించే పైపులు, పనుల సమయంలో

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారుల పునరుద్ధరణ, తాత్కాలిక మార్గాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మ్యాదరి విఠల్, భరత్ కుమార్, భాగ్యలక్ష్మి, అంజయ్య, మన్నె నాగేష్, పద్మ, భారతమ్మ, లక్ష్మి, రమేష్, నాగేష్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ నాయికోటి మధు మణయ్య, మల్లికార్జున్, సంకి నర్సింలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

నిజాంపేట మండల పరిధిలోని ర్యాలమడుగు గ్రామానికి చెందిన దొంతిగారి సుజాత మల్లేష్ దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ లు పాల్గొని, నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు లభించడంతో దొంతిగారి సుజాత మల్లేష్ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసిందని, వారి కొత్త జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు, నిర్మాణం, బిల్లుల చెల్లింపు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పాటు లింగారెడ్డి నిజాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పందరి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ర్యలమడుగు గ్రామ సర్పంచ్ సాయిలు, రాధా కిషన్ సెట్, సుబుర్ కౌన్సిలర్, మల్లేష్, సాయిలు, వెంకటరములు, కిష్టయ్య, లక్ష్మయ్య, నాగయ్య ఉప సర్పంచ్, సాయిలు, తదితర ముఖ్య నాయకులు ర్యాలమడుగు గ్రామ ప్రజలు పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కు సంబంధించిన జిల్లా స్థాయి ఎంపికలు, టోర్నమెంట్ సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో విజయవంతంగా నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26, 27న జె.ఎన్. స్టేడియం, హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆఖిలేష్ రెడ్డి, డివైఎస్ వో హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన అథ్లెట్లకు టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథిగా ఆఖిలేష్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్, జిల్లా అధ్యక్షులు సోహైల్ అలీ, మాజీ కౌన్సిలర్ బంగారు, వెండి, కాంస్య పతకాలను అందజేశారు. ఈ టోర్నమెంట్ విజయవంతానికి సజావుగా జిల్లా జట్టు ఎంపికకు సహకరించిన 15 మంది పిడిలు పిఇటిలకు, అలాగే రిటైర్డ్ పిడిలు శర్ఫోద్దిన్ ఆసిఫ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ వికాస్ కాలే బర్త్‌డే వేడుకలు

తెలంగాణ మంజీర న్యూస్....

సంగారెడ్డి పట్టణంలోని సిటీ హాస్పిటల్ అధినేత రాజు ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వికాస్ కాలే గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, స్నేహితులు, బంధువులు పాల్గొని డాక్టర్ వికాస్ కాలేకు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ మాట్లాడిన రాజు, “డాక్టర్ వికాస్ కాలే గారు రోగులకు అందిస్తున్న సేవలు అభినందనీయం” అని అన్నారు. డాక్టర్ వికాస్ కాలే సంగారెడ్డిలో ప్రముఖ ఆర్థోపెడిషియన్‌గా సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, స్నేహితులు, బంధువులు పాల్గొని డాక్టర్ వికాస్ కాలేకు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ మాట్లాడిన రాజు, “డాక్టర్ వికాస్ కాలే గారు రోగులకు అందిస్తున్న సేవలు అభినందనీయం” అని అన్నారు.

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని హోళియ దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాఖమూరి యాద గిరి డిమాండ్ చేశారు. సోమ వారం విడుదల చేసిన ప్రకటన లో ఆయన పలు డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లారు. ఎస్సీ 57 ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఆ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎంబీసీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశంకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ 57 ఉపకులాలకు ప్రస్తుతం ఆర్డీవో ద్వారా జారీ చేస్తున్న కుల ధ్రువపత్రాలను స్థానిక తహసీల్దార్ల ద్వారానే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ కులాలకు ప్రస్తుతం అమలులో ఉన్న 15 శాతం రిజర్వేషన్లను 22 శాతానికి పెంచాలని, అన్ని ప్రైవేటు రంగ సంస్థల్లోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని యాదగిరి డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, సంబంధిత వర్గాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

భద్రకాళి కార్ వాష్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన రొంటాల సుహాసిని మనోజ్ రావు

హుజురాబాద్ సెప్టెంబర్ 21 తెలంగాణ మంజీరా ప్రతినిధి

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో (భారత్ పెట్రోల్ బంక్ పక్కన) నూతనంగా ఏర్పాటు చేసిన ‘భద్రకాళి కార్ వాష్ సెంటర్’ను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్ యజమాని కొలిపాక సాయికి ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంజలి, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కార్ యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జేకే టైర్ షోరూం ప్రారంభం

పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ పాస్టర్ ఎం.ప్రకాష్

హుజురాబాద్ సెప్టెంబర్ 21 తెలంగాణ మంజీరా ప్రతినిధి

హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జేకే టైర్ షోరూంను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యజమాని బెల్సన్‌కు వారు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు. నూతన వ్యాపారంలో వారు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంజలి, హుజురాబాద్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ పాస్టర్ ఎం.ప్రకాష్, స్థానిక కౌన్సిలర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

సుల్తానాబాద్, సెప్టెంబర్-21తెలంగాణ మంజీరా

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మూడవ వార్డులో కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వార్డులోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచితంగా వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు అందించడం అభినందనీయమన్నారు. శిబిరంలో వైద్య సిబ్బంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిపై తగిన సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేశారు. అనంతరం కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి, దివ్య, ఏఎన్ఎం న్యాతరి రమ, ఆశా వర్కర్లు నోముల సుజాత, స్వరూప, సుగుణ, కోమల, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

ప్రజావాణికి 13 దరఖాస్తులు

ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అధికారులు

హుజూరాబాద్ సెప్టెంబర్ 21 తెలంగాణ మంజీరా ప్రతినిధి

హుజూరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ‘ప్రజావాణి’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ కిషన్, ఎంపీడీవో సునీత పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నుంచి పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరించారఈ వారం ప్రజావాణికి మొత్తం 13 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సునీత ఒక ప్రకటనలో తెలిపారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు గృహ నిర్మాణ శాఖ (హౌసింగ్): 5మున్సిపాలిటీ: 4పంచాయతీరాజ్: 2రెవెన్యూ: 1విద్యుత్ శాఖ: 1ప్రజల నుంచి వచ్చిన ఈ దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.